క్లుప్తంగా

కంఠం సబ్‌స్టేషన్‌లో కొత్త బ్రేకర్లు ఏర్పాటు



నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండలంలోని కంఠం విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో రెండు ఫీడర్ లైన్ల కొత్తగా ఏర్పాటు చేసిన బ్రేకర్ లను ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ మన్నేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఫీడర్ లైన్లకు బ్రేకర్ లు ఏర్పాటు చేయడంతో విద్యుత్తు సరఫరాలో సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఈ అశోక్, ఏఈలు రవి, రమేష్, ట్రాన్స్ కో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ఆటపాటలు



రెంజల్(బోధన్): పట్టుదలతో చదివతేనే విజయాలు వరిస్తాయని ఎంఈవో ఆంజనేయులు అన్నారు. రెంజల్‌లోని ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో అలరించారు.

బోధన్: పట్టణంలోని విజయ సాయి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. బోధన్ కోర్టు న్యాయమూర్తి శేష తల్ప సాయి, ఎంఈవో నాగయ్య, సీఐ వెంకటనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల ఆటపాటలు అలరించాయి.

టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థుల మార్కుల అంతర్గత మూల్యాంకనంను ఎంఈవో రాజగంగారాం మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల మూల్యాంకనంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను వార్షిక పరీక్షల కోసం సన్నద్ధం చేయాలని సూచించారు. హెచ్ఎం కనక గంగాధర్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ చికిత్స సేవలు ఉపయోగించుకోవాలి



వేల్పూర్: స్థానిక పీహెచ్‌సీలో అందుబాటులోకి వచ్చిన టీబీ చికిత్స సేవలను రోగులు ఉపయోగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో టీబీ ఇంజక్షన్‌ను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని చెప్పారు. జిల్లా టీబీ నియంత్రణ అధికారి దేవి నాగేశ్వరి, వైద్యాధికారులు వీణ, శరత్‌చంద్ర, రవిగౌడ్,నారాయణ,వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరు చేరేదెలా..?

- శిథిలావస్థలో నిజాంసాగర్ కాలువలు
- విరిగిన షట్టర్లు, ధ్వంసమైన తూములు



తూములకు అడ్డంగా పడి ఉన్న షట్టర్లు



శిథిలావస్థకు చేరిన తూము

నందిపేట్(ఆర్మూర్): మండల పరిధిలో కొన్ని చోట్ల నిజాంసాగర్ ప్రధాన కాలువలు శిథిలావస్థకు చేరాయి. ప్రధాన కాలువల్లో పిచ్చి మొక్కలు పేరుకుపోయి నీరు దిగువకు చేరకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మండలం పరిధిలో 74వ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ 19 కిలోమీటర్ల మేర ఉంది. దీనికి 11 సబ్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నాయి. నాలుగింటికి మాత్రమే షట్టర్లు ఉన్నాయి. ఈ ప్రధాన కాలువ ద్వారా నందిపేట, మాక్లూర్ మండలాల్లోని సుమారు 26 గ్రామాలకు సాగునీరు అందించాలి. ప్రతి ఏడాది నందిపేట మండలంలోని ఆంధ్రనగర్, వెల్మల్, అయిలాపూర్, కంఠం గ్రామాలకు మాత్రమే నీరు చేరుతుంది. మిగితా గ్రామాలకు నీరు చేరడం లేదు. కాలువల నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు నోచుకోకపోవడంతో కొన్ని చోట్ల ఇసుకమేటలు వేశాయి. మరి కొన్ని చోట్ల ఆనవాళ్లు లేకుండా పోయాయి. ప్రధాన కాలువలే కాకుండా పంట పొలాలలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేసిన పిల్ల కాలువలు సైతం ఆనవాళ్లు కోల్పోయాయి. కొన్ని చోట్ల షట్టర్లు విరిగి పోవడం, మరికొన్నింటిని దొంగలు ఎత్తుకెళ్లడంతో నీరు వృథాగా పోతుంది. నిజాంసాగర్ ప్రధాన కాలువలు, పిల్లతూములు, తూములు, షట్టర్లు మరమ్మతులు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రధాన కాలువతో పాటు 82 డిస్ట్రిబ్యూటరు కాలువల జంగల్ కటింగ్, తూముల మరమ్మతులు, ఇసుక మేటల తొలగింపు పనులను చేపట్టి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

సాగునీరు అందించాలి

నిజాంసాగర్ ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీలు, తూములు, షట్టర్లు, కాలువ కట్టలకు పడ్డ గండ్లు, లీకేజీల మరమ్మతులు చేయాలి. ఇందు కోసం ఇరిగేషన్ అధికారులు విడతల వారీగా పనులు చేపట్టాలి. – నాగేశ్వరరావు, రైతు, రైతుఫారం

మరమ్మతులు చేపట్టాలి

నిజాంసాగర్ కాలువలకు మరమ్మతులు చేపట్టాలి. ఇందులో భాగంగా కాల్వలకు సీసీ లైనింగ్ పనులతో పాటు లీకేజీలను సరిచేయాలి. చివరి ఆయకట్టు వరకు నీరందించాలి. విడతల వారీగా అన్ని గ్రామాలకు నీరందించాలి. – ఉమ్మెడ ఊశన్న, రైతు, నందిపేట

నిధుల కోసం ప్రతిపాదించాం

బిగించిన షట్టర్లు దొంగలు ఎత్తుకెళ్తున్నారు. కాలువల మరమ్మతుల కోసం నిధులను ప్రతిపాదించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేపడుతాం. – ప్రవీణ్, నీటిపారుదల శాఖ ఏఈ

పట్టభద్రులు అభివృద్ధికి పట్టం కట్టాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్: అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగ యువత, పట్టభద్రులు అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ ఇట్టెం జీవన్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్, నాయకులు మోత్కూరి లింగా గౌడ్, అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, ఆర్మూర్ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి, మచ్చర్ల జితేందర్, ఆకుల రాము, శాల ప్రసాద్, వెంకట్రాం రెడ్డి, చిన్నారెడ్డి తదితరులున్నారు.

బీసీ కులగణన చేసిన ఘనత కాంగ్రెస్‌దే

ఆర్మూర్‌టౌన్: బీసీ కులగణన చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పీసీసీ అధికార ప్రతినిధి ఏబీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి వేయాలన్నారు. కార్యాక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, దూదిగాం ప్రమోద్, మీసాల రవి, బట్టు శంకర్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్‌హెచ్‌వో సత్య నారాయణ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 27న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



వెల్మల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రెంజల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

రెంజల్(బోధన్): ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతు పట్టభద్రులను కలిసి ఆయా పార్టీల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నాయకులు సాయరెడ్డి, సాయిబాబ గౌడ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నిజాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ యాల్ల సాయరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఏఎంసీ డైరక్టర్ పెంట ఇంద్రుడు, నాయకులు రాజేందర్, మచ్చర్ల పెద్ద గంగారాం, వెల్మల్‌గోపి, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



మాట్లాడుతున్న రాజశేఖర్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని పిప్రి రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో ఫేర్‌వేల్ డే, స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు వార్షిక పరీక్షలలో భయపడకుండా పరీక్షలు బాగా రాసి కళాశాల, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలన్నారు. క్రీడల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యాక్రమాలు అలంరించాయి. కార్యాక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయాంద్‌రెడ్డి, ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంచందర్, రాంప్రసాద్, శ్రీకాంత్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృ, పితృ పాద పూజోత్సవం



తల్లులకు పాద పూజ చేస్తున్న విద్యార్థులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో మంగళవారం మాతృ, పితృ పాద పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద పూజ చేసి ఆశీర్వాదాలు అందుకున్నారు. అలాగే కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ గంగా ప్రసాద్ విద్యార్థుల జీవితాల్లో తల్లితండ్రుల పాత్రను వివరించారు. చదువు వైపు ఏకాగ్రత కుదరడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్కారం ప్రసాద్, లక్కారం సాగర్, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న వినయ్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామం నుంచి నందిపేట మండలం వన్నెల్ కే, సిద్దాపూర్ గ్రామాల వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మగ్గిడి నుంచి రూ.9 కోట్ల 47 లక్షల రోడ్లు భవనాల శాఖ నిధుల నుంచి రోడ్డు నిర్మాణ పనులు చేపడతున్నారు. దీంతో వినయ్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ అర్మూర్ మండల అధ్యక్షుడు చిన్నా రెడ్డి, నాయకులు విట్టం జీవన్ ,నాగరాజు, అశోక్, దేవరాజు, రాకేష్ రెడ్డి, సిద్దాపూర్ గంగాధర్, అందాపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



నందిపేట శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో..



సిద్దులగుట్టపై శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



అక్లూర్ ఆనంద రాజరాజేశ్వర ఆలయంలో..



కొత్తపల్లిలో పల్లకీ సేవ..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై మంగళవారం శివపార్వతుల కల్యాణం నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సమక్షంలో వైభవంగా జరిగింది. వేద మంత్రల మధ్య స్వామివారి కల్యాణాన్ని అమ్మవారి తరుపు కొంతం ముంజుల, మురళి, అబ్బాయి తరుపున విజయ్‌కుమార్,జ్యోతిలు ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, మంజుల, సతీష్, శ్రీనివాస్, సిద్దుల గుట్ట సేవాసమితి, భక్తులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని అక్లూర్ గ్రామంలో ఆనంద రాజరాజేశ్వర ఆలయం ఎనిమిదో వార్షికోత్సవ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం వేద పండితుల మంత్రాల మధ్య శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.భక్తులు పూజలు నిర్వహించారు. వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రానికి సమీపంలోని శ్రీకేదారీశ్వర ఆశ్రమంతో పాటు, నందికేశ్వర ఆలయంలో మంగళవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన మట్టి శివలింగానికి లక్షా పదహారు రుద్రాక్షలతో అభిషేకం, అర్చన ప్రదోశకాల పూజలు నిర్వహించారు. స్వామి వారి రథోత్సవం, ఊరేగింపు నిర్వహించారు.

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో, బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో రామలింగేశ్వరస్వామి ఆలయంలో, ముప్కాల్ మండల కేంద్రంలో మర్రి చెట్టు వద్ద, కొత్తపల్లిలో రాజరాజేశ్వర ఆలయం వద్ద, వెల్కటూర్, బుస్సాపూర్ గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఈసందర్భంగా రుద్ర హోమం చేపట్టారు. మహ శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

నాళేశ్వర్ శివాలయంలో కోనేరు పున:ప్రారంభం



నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామ పురాతన శివాలయంలో మంగళవారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కోనేరు పునర్నిర్మాణం చేసి ప్రారంభించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి, పార్వతి మాత విగ్రహాలకు గంగా స్నానం చేయించి ఊరేగింపుగా శివాలయంలోకి తీసుకెళ్లారు. బుధవారం మహాశివరాత్రివేడుకలు వైభవంగా జరగనున్నాయి. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, గ్రామ అభివృద్ధి కమిటీ, వీడీసీ సభ్యులు రమేష్ శ్యామ్, సాయినాథ్, హరీష్ , రాకేష్, గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తడిపొడి చెత్తపై అవగాహన

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని 19వ వార్డులో మంగళవారం మహిళలకు తడిపొడి చెత్తపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ మాట్లాడుతూ.. మహిళలు ఇంట్లో తడిపొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త వేయొద్దని సూచించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, మెప్మా ఆర్పీ సహస్ర, కాలనీ మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	ది డెవిల్స్ చైర్ (తెలుగు) -10.40, రామం రాఘవం (తెలుగు) -1.55, జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు) - 4.30, 7.20, 10.10
స్క్రీన్-2	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) - 10.15, 4.00, 7.10, 10.20, బాపు (తెలుగు)-1.25
స్క్రీన్-3-	జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు)-10.10, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు)-1.00, ఛావా(హిందీ)-4.10, బాపు(తెలుగు)-7.30, తండేల్ (తెలుగు)-10.05
స్క్రీన్-4	బాపు(తెలుగు)-10.30, తండేల్ (తెలుగు)-1.05, సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-4.10, ఛావా (తెలుగు) - 7.10, 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పషియన్)

స్క్రీన్-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ - 4.30, 10.20
స్క్రీన్-2	ఛావా (హిందీ) -11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్-3	తండేల్ (తెలుగు) - 1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) -10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-2	ఛావా(హిందీ) - 10.00, 7.20, 10.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) - 1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా - 4.30
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ) - 1.20 తండేల్(తెలుగు) - 4.40, 10.20 బాపు(తెలుగు) - 7.45
స్క్రీన్ -4	ది డెవిల్స్ చైర్ (తెలుగు) - 11.30 రామం రాఘవం (తెలుగు) - 1.45 ఛావా (హిందీ) - 4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు) - 7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా - 10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు) - 11.15, 6.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు) - 2.15, 9.15
నటరాజ్	ఛావా (హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,700	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,710		

– నిజామాబాద్ బిజినెస్

శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



కుర్నాపల్లిలోని ఉమామహేశ్వరాలయం



ఉప్లూర్‌లో కొలువైన బాలరాజేశ్వరుడు



అంక్సాపూర్ దత్తాశ్రమంలో పాదరసలింగం

ఎడపల్లి(బోధన్): మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఉమామహేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయంలో వేడుకలు బుధవారం నుంచి ప్రారంభమై మార్చి 3వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. వందల ఏళ్ల నాటి ఉమామహేశ్వరాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తుడు దమ్మన్నగారి లచ్చారెడ్డి నూతన ఆలయ నిర్మాణానికి రూపకల్పన చేశారు. గ్రామస్తుల సహకారంతో తన సొంత డబ్బును వెచ్చించి రాతి కట్టడంతో ఆలయ నిర్మాణం చేశారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం

మహాశివరాత్రి రోజున ఆలయంలో మహారుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం చిన్న రథోత్సవం, , మార్చ్ 2న సాయంత్రం పెద్దరథోత్సవం, 3న పల్లకీ సేవ, చక్ర స్నానం, జాతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈమేరకు ఏర్పాటు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు.

దత్తాశ్రమంలో పాదరసలింగం

వేల్పూర్: మండలంలోని శివాలయాలు బుధవారం జరిగే శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. అంక్సాపూర్ దత్తాశ్రమంలోని పాదరసలింగం, వేల్పూర్, మోతె, అక్లూర్, కుకునూర్, పచ్చలనడ్కుడ గ్రామాలలోని రాజరాజేశ్వర దేవాలయాలు ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. దేవాలయాలకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు.

ఉప్లూర్‌లో శ్రీబాలరాజేశ్వరస్వామి దేవాలయం

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ శ్రీ బాలరాజేశ్వర స్వామి దేవాలయం మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. ఆలయానికి రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాలను అలకంరించారు. స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. జాతర కోసం తరలి వచ్చే భక్తుల కోసం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేశారు. గురువారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రం తరువాత రెండో పుణ్యక్షేత్రంగా ఉప్లూర్‌లోని శ్రీ బాలరాజేశ్వరస్వామి దేవాలయం ప్రసిద్ధికెక్కింది.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899